గవర్నర్ జిష్ణుదేవ్ వర్మకు ఘన స్వాగతం

గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మకు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలుకుతున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా

జనగామ చౌరస్తా, ఆగస్టు 29 : తొలిసారిగా జిల్లా పర్యటనకు వచ్చిన రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మకు గురువారం కలెక్టరేట్‌లో కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా, వెస్ట్‌జోన్ డీసీపీ రాజమహేంద్ర నాయక్, ఎమ్మెల్యేలు పల్లా రాజేశ్వర్‌రెడ్డి, కడియం శ్రీహరి, ఎంపీ కడియం కావ్య ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు కలిసి పుష్పగుచ్ఛాలు, శాలువాలతో ఘన స్వాగతం పలికారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించేలా మహిళా కళాకారులు బోనాలతో గవర్నర్‌ను ఆహ్వానించారు. గవర్నర్ పోలీసుల గౌరవ వందనం స్వీకరించి, జాతీయ గీతాలాపనలో పాల్గొన్నారు. కలెక్టరేట్ ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రత్యేక స్టాల్స్‌ను గవర్నర్ పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లాలోని కవులు, కళాకారులు, వివిధ రంగాలకు చెందిన ప్రతినిధులను పరిచయం చేసుకున్నారు. అనంతరం జిల్లా అభివృద్ధి, ప్రగతి కార్యక్రమాలపై కలెక్టర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా గవర్నర్‌కు వివరించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమునా లింగయ్య, కౌన్సిలర్లు గాడిపెల్లి ప్రేమలతారెడ్డి, బండ పద్మ, వాంకుడోత్ అనిత, పగిడిపాటి సుధ, గుర్రం భూలక్ష్మి, పేర్ని స్వరూప, మల్లిగారి చంద్రకళ, జూకంటి లక్ష్మి, బీఆర్ఎస్ నాయకులు పసుల ఏబేల్, నీల యాదగిరి, రావెల రవి, మల్లిగారి రాజు, గుర్రం నాగరాజు, జూకంటి శ్రీశైలం, పట్టణ యూత్ అధ్యక్షుడు ఉల్లెంగుల సందీప్, కే వంశీకృష్ణ పాల్గొన్నారు.

సాంస్కృతిక కళాకారులకు అవమానం

గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ జిల్లా పర్యటనలో తెలంగాణ సాంస్కృతిక సారథి (టీఎస్ఎస్) కళాకారులను డీపీఆర్వో బండి పల్లవి అవమానించారంటూ సారథి కళాకారుడు మూడావత్ సంజీవ్ నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ సారథి కళాకారులకు డీపీఆర్వో పాస్‌లు ఇవ్వకపోవడంతో పోలీసులు తమను కలెక్టరేట్‌లోని రూమ్ నంబర్ జీ-5కి మాత్రమే పరిమితం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. గవర్నర్ పర్యటన ఉన్నందున గురువారం ఉదయం 7 గంటల వరకు కలెక్టరేట్‌కు చేరుకోవాలని డీపీఆర్వో తమకు ఆదేశాలు ఇచ్చినట్లు గుర్తు చేశారు. తీరా ఇక్కడికి వచ్చిన ప్రభుత్వ కళాకారులను కాకుండా ప్రైవేట్ కళాకారులకు పాసులు జారీ చేసి వారితో ప్రదర్శనలిప్పించి గవర్నర్‌కు స్వాగతం పలికించినట్లు పేర్కొన్నారు. అంతేకాకుండా తమను డీపీఆర్వో పల్లవి చెప్పుకోలేని పరుష పదజాలంతో తిట్టినట్లు పేర్కొన్నారు. ప్రతినెలా తీసుకునే

డీపీఆర్వో పల్లవిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్న కళాకారులు

జీతంలో జిల్లాలోని 21మంది కళాకారులు ప్రతిఒక్కరూ రూ.వెయ్యి చొప్పున తనకు డబ్బులు ఇస్తేనే మీ అటెండెన్స్‌పై సంతకం చేస్తానని డీపీఆర్వో అన్నట్లు సంజీవ్‌నాయక్ తెలిపారు. టీఎస్ఎస్ కళాకారులను ఇబ్బందులకు గురి చేస్తున్న డీపీఆర్వో పల్లవిపై కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

షరతులు లేకుండా రుణమాఫీ చేయాలి

స్టేషన్ ఘన్‌పూర్: ఆర్డీవోకు వినతిపత్రం అందజేస్తున్న సీపీఎం నాయకులు

స్టేషన్ ఘన్‌పూర్, ఆగస్టు 29: ఎలాంటి షరతులు లేకుండా రైతులకు పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయాలని సీపీఎం ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయం ఎదుట గురువారం ధర్నా చేశారు. పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మండల కమిటీ ఆధ్వర్యంలో ఆర్డీవోకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి మునిగెల రమేశ్ మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతులందరికీ రుణమాఫీ చేస్తామని చెప్పి, ఇప్పుడు ఐదు సంవత్సరాల వరకే రుణమాఫీ చేస్తాననడం సరికాదని, 2014 నుంచి బ్యాంకుల్లో అప్పు తీసుకున్న ప్రతి రైతుకు రుణమాఫీ చేయాలన్నారు. కొందరికి రూ.రెండు లక్షల లోపు ఉన్నా రుణమాఫీ కాలేదన్నారు. రైతు పండించిన ప్రతి పంటకు రూ. వెయ్యి బోనస్ ప్రకటించాలన్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు కోడెపాక యాకయ్య, మండల కమిటీ సభ్యులు దైద రాములమ్మ, చిలుముల్ల భాస్కర్, మంద మహేందర్, పోలాసు పరమేశ్, శాఖ కార్యదర్శులు ఎం నరసింహులు, వీ సోమయ్య, సీ రాజు, నాయకులు పీ పద్మాకర్, ఎన్ రాజు, పీ సాంబయ్య, కే రాజు, ఆర్ యాదగిరి, పీ పెద్దిరెడ్డి, కొమురయ్య పాల్గొన్నారు.

రఘునాథపలి/ లింగాలఘణపురంలో..

రఘునాథపలి/ లింగాలఘణపురం ఆగస్టు 29: ఎలాంటి షరతులు లేకుండా రైతులందరికీ రుణమాఫీ చేసి కొత్త రుణాలు ఇవ్వాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు పొదల నాగరాజు, మండల కార్యదర్శి గంగాపురం మహేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేసి అనంతరం వారు మాట్లాడారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు రుణమాఫీ చేయాలని, కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత సాకులతో రుణమాఫీ కాకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని పేర్కొన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఒక్కరికీ రుణమాఫీ చేయాలని, లేకపోతే కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్ విమలకు వినతిపత్రం అందజేశారు. మండల కమిటీ సభ్యుడు కాసాని పుల్లయ్య, కడారి అంజనేయులు, గొడుగు కోనయ్య, కాసాని ఎంకన్న, కుంట్ల దాసు, మద్దూరి రామ నర్సయ్య, చిన్న సిద్ధులు, గోసంగి శంకరయ్య, చెన్నూరు ఉప్పల్లయ్య, మచ్చ వెంకటేశ్, కుంటి సాయికుమార్ పాల్గొన్నారు.

బచ్చన్నపేటలో సీపీఎం ధర్నా

బచ్చన్నపేట: ఎలాంటి షరతులు లేకుండా రైతులకు రూ.2లక్షల రుణమాఫీ చేయాలని సీపీఎం మండల కార్యదర్శి బెల్లకొండ వెంకటేశ్ అన్నారు. బచ్చన్నపేటలోని తహసీల్ ఎదుట ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ పార్టీ వెంటనే అమలు చేయాలన్నారు. రైతులపై ప్రభుత్వం చిన్న చూపు చూస్తోందన్నారు. అనంతరం ఆర్ఐ శ్రీనివాసరావుకు వినతిపత్రం అందజేశారు. రవీందర్‌రెడ్డి, అశోక్, రాములు, లక్ష్మి, బలరాములు, ఐలయ్య, రాజవ్వ, సులోచన, ఇందిర, ప్రసాద్ పాల్గొన్నారు.

జనగామ చౌరస్తా: ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న ఉపాధ్యాయులు

జఫర్‌గఢ్: మోడల్ పాఠశాలలో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ శ్రీకాంత్, పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

రఘునాథపల్లి: ధ్యాన్‌చంద్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

క్రీడలను పాఠ్యాంశంగా చేర్చాలి

- ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు
- జిల్లాలో ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం

జనగామ చౌరస్తా, ఆగస్టు 29: భారత హాకీ క్రీడా పితామహుడు ధ్యాన్‌చంద్ జయంతిని పురస్కరించుకొని జిల్లాలో గురువారం క్రీడా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిదులు, నాయకులు, అధికారులు, ప్రిన్సిపాల్స్ ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ధ్యాన్‌చంద్ స్ఫూర్తితో ప్రాథమిక విద్య నుంచే క్రీడలను పాఠ్యాంశంగా చేర్చి విద్యార్థుల్లోని ప్రతిభను వెలికితీయాలనారు. జిల్లా కేంద్రంలోని ధర్మకంచ మినీస్టేడియంలో నిర్వహించిన వేడుకల్లో ముఖ్య అతిథిగా జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి వెంకట్‌రెడ్డి, విశిష్ట అతిథిగా మున్సిపల్ వైస్‌చైర్మన్ మేకల రాంప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి అనంతరం వారు మాట్లాడారు. క్రీడలు మానసిక, శారీరక ఆరోగ్యానికి ఉపయోగపడుతాయన్నారు. కార్యక్రమంలో జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి గంగిశెట్టి మనోజ్‌కుమార్, శిక్షకులు రంజిత్‌కుమార్, బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు సుగుణాకర్, హనుమంతరావు, ప్రముఖ వైద్యుడు అశోక్‌కుమార్ పాల్గొన్నారు.

విద్యార్థుల్లోని ప్రతిభను వెలికితీయాలి

స్టేషన్ ఘన్‌పూర్: ప్రాథమిక విద్య నుంచే క్రీడలను పాఠ్యాంశంగా చేర్చి విద్యార్థుల్లోని ప్రతిభను వెలికితీయాలని జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు, ఛాగల్ గ్రామ మాజీ సర్పంచ్ పోగుల సారంగపాణి అన్నారు. గురువారం భారత హాకీ మాంత్రికుడు ధ్యాన్‌చంద్ జయంతి సందర్భంగా జాతీయ క్రీడాదినోత్సవాన్ని ఫిజికల్ డైరెక్టర్ టీ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మండలంలోని ఛాగల్లు జడ్పీ ఉన్నత పాఠశాలలో ప్రారంభించారు. ముఖ్య అతిథిగా హాజరైన సారంగపాణి, మండల నోడల్ అధికారి జీ కొమురయ్య మాట్లాడారు. ప్రభుత్వం ఆరు

దేవరుప్పుల: మాట్లాడుతున్న కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీరాం

సబ్జెక్టులకు అదనంగా క్రీడలను కూడా సబ్జెక్టుగా పరిగణించి, స్పష్టమైన కరిక్యులం రూపొందించి, పాఠశాల విద్యలో మార్పులు తీసుకురావాలన్నారు. నేటి యువత, విద్యార్థులు క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులకు కబడ్డీ, వాలీబాల్ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. అలాగే ఛాగల్ నుంచి వివిధ క్రీడల్లో రాణించి జాతీయ స్థాయి పోటీలకు ప్రాతినిధ్యం వహించిన శాతరబోయిన శ్రవణ్, రంగు రాహుల్, పిట్టల తేజస్విని సన్మానించారు. కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు ఏ అంజిరెడ్డి, జే రాజేంద్రప్రసాద్, ఓ పరమేశ్వరి, పీ రఘుపతి, కే ప్రకాశం, కే రంజిత్‌కుమార్, జీ శ్రీనివాస్, సీహెచ్ విజయకుమారి, ఎస్ వెంకటేశ్, ఏ సోమరాజు, ఆర్ శాంతి, పీ లలితకుమారి, ఎస్ దేవేందర్‌కౌర్, గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.

దేవరుప్పులలో..

దేవరుప్పుల: హాకీ మాంత్రికుడు ధ్యాన్‌చంద్ జయంతిని పురస్కరించుకుని మండల కేంద్రంలోని ప్రశాంతి విద్యానికేతన్‌లో క్రీడా పోటీలు నిర్వహించారు. మండల కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు నల్ల శ్రీరాం ప్రారంభించారు. కబడ్డీ, క్రికెట్ పోటీలు నిర్వహించగా పలువురు మాట్లాడారు. ధ్యాన్‌చంద్‌ను ఆదర్శంగా తీసుకుని క్రీడాకారులు విశ్వజేతలు కావాలన్నారు. కబడ్డీ క్రీడాకారుడు పిట్టల సోమయ్యను సన్మానించారు. అనంతరం విజేతలకు పాఠశాల కరస్పాండెంట్ పాండుకృష్ణ బహుమతులు అందజేశారు. ప్రిన్స్‌పాల్ స్వప్న, సురంజన్‌రెడ్డి, జక్కుల గంగరాజ్, ఇనుముల నాగరాజు ఉన్నారు.

రఘునాథపల్లిలో..

రఘునాథపల్లి: మండల కేంద్రంలో ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఎర్రోళ్ల కుమార్‌గౌడ్ మాట్లాడారు. ధ్యాన్‌చంద్ స్ఫూర్తితో రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కోళ్ల రవిగౌడ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు మేకల నరేందర్, గాదే మహేందర్‌రెడ్డి, మినుముల వెంకట్‌రెడ్డి, మాజీ సర్పంచ్ మల్లేశ్, బీ కుమార్‌గౌడ్, ఎన్ యాకస్వామి గౌడ్, టీ వెంకటేశ్‌యాదవ్ పాల్గొన్నారు.

పాఠశాలల్లో క్రీడాదినోత్సవం

జఫర్‌గఢ్: మండల కేంద్రంలోని మోడల్, కూనూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో గురువారం ప్రిన్సిపాల్ దేవుల పల్లి శ్రీకాంత్ అధ్యక్షతన గిడుగు రామ్మూర్తి జయంతి సందర్భంగా వ్యవహారిక భాషా దినోత్సవం, భారత హాకీ క్రీడా మాంత్రికుడు ధ్యాన్ చంద్ జయంతి సందర్భంగా క్రీడా వేడుకలు జరిపారు. విద్యార్థులకు వ్యాసరచన, కవిత, ఉపన్యాస పోటీలు నిర్వహించారు. అంతర్జాతీయ క్రీడాకారుల చిత్రపటాలను విద్యార్థులు ప్రదర్శించారు. అనంతరం విజేతలకు ప్రిన్సిపాల్ బహుమతులను అందించారు. కూనూరు ప్రభుత్వ పాఠశాలలో హెచ్ఎం ఎండీ ఫర్వేజ్ అధ్యక్షతన ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఉపాధ్యాయులు మహేందర్, రాజు, శ్రీనాథ్, కిరణ్‌కుమార్, మూర్తి, కందగట్ల గణేశ్, మనోజ్, సాయికుమార్, రమేశ్‌బాబు పాల్గొన్నారు.

రుణమాఫీ కాని రైతుల వివరాలు సేకరణ



రైతు కుటుంబంతో సెల్ఫీ దిగుతున్న ఏడీఏ పరశురాంనాయక్

- ఏడీఏ పరశురాం నాయక్
- దేవరుప్పుల మండలంలో రుణమాఫీ కాని రైతులు 884 మంది

దేవరుప్పుల, ఆగస్టు 29: దేవరుప్పుల యూనియన్ బ్యాంక్, సింగరాజుపల్లి ఏపీజీవీబీలో కలిపి మొత్తం 884 మందికి రేషన్ కార్డు లేక మూడు విడుతల్లో రుణమాఫీ కాలేదని వ్యవసాయశాఖ ధ్రువీకరించింది. వీరిని గుర్తించేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కుటుంబ నిర్ధారణ యాప్‌లో రైతుల వివరాలను అప్‌లోడ్ చేసేందుకు వ్యవసాయశాఖ అధికారితో సెల్ఫీ దిగాల్సి ఉంటుంది. ఈ యాప్‌లో పేర్లు ఉన్న ప్రతి ఒక్కరికీ ఆయా క్లస్టర్లలో పనిచేస్తున్న వ్యవసాయ విస్తరణాధికారులు స్వయంగా ఫోన్లు చేసి రైతు వేదిక వద్దకు కుటుంబ సభ్యులతో రావాలని తెలుపుతున్నారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో రుణమాఫీ కాని రైతులు తమ కుటుంబాలతో గురువారం రాగా, ఆయా రైతు కుటుంబాలతో పాలకుర్తి సహాయ వ్యవసాయ సంచాలకుడు పరశురాంనాయక్ సెల్ఫీ దిగి వారి వివరాలను అప్‌లోడ్ చేశారు.

నష్కల్ గ్రామ పంచాయతీలో..

చిల్పూరు: మండలంలోని నష్కల్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో రుణమాఫీ కాని రైతుల వివరాలు సేకరించి, వ్యవసాయ సంబంధిత యాప్‌లో అప్‌లో చేస్తున్నట్లు ఏవో నజిరుద్దీన్ తెలిపారు. రైతులు తమ వివరాలు, కుటుంబంతో కార్యాలయానికి తరలి రావాలని సూచించారు. కార్యక్రమంలో ఏఈవో వినయ్‌కుమార్, సామాజిక సేవకుడు చిట్యాల దయాకర్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ అథ్లెటిక్స్ పోటీలకు సాంకేతిక నిపుణుడిగా అశోక్ కుమార్

జనగామ చౌరస్తా, ఆగస్టు 29: బెంగళూరులో ఈనెల 30 నుంచి సెప్టెంబర్ 2 వరకు జరిగే 63వ జాతీయ ఓపెన్ అథ్లెటిక్స్ పోటీలకు జనగామ జిల్లాకు చెందిన ఆవుల అశోక్ కుమార్ సాంకేతిక నిపుణుడిగా ఎంపికయ్యారు. గురువారం అశోక్‌కుమార్ ఒక ప్రకటన విడుదల చేశారు. ఆయన ఎంపికపై జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రతినిధులు, క్రీడాకారులు హర్షం వ్యక్తం చేశారు.

నేడు సిద్ధులగుట్టలో భైరవస్వామి విగ్రహ ప్రతిష్ఠాపన

బచ్చన్నపేట, ఆగస్టు 29: మండలంలోని కొడవటూరు సిద్ధేశ్వరస్వామి ఆలయ పరిధిలోని వంటశాల వద్ద నేడు కాళభైరవస్వామి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో చిందం వంశీ తెలిపారు. గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మమాట్లాడారు. కార్యక్రమంలో ఆలయ పూజారి ఓంనమశివాయ, అర్చకులు సదాశివుడు, మహాశివుడు, సంగమేశ్వర్, సిబ్బంది మధు, లక్ష్మీకాంత్‌రెడ్డి, భానుప్రకాశ్‌రెడ్డి పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్రగాయాలు

రఘునాథపల్లి, ఆగస్టు 29: రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలైన ఘటన మండలంలోని నిడిగొండ బస్టాండ్ సమీపంలో గురువారం రాత్రి జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. స్టేషన్‌ఘన్‌పూర్ మండలం ఇప్పగూడెం గ్రామానికి చెందిన ఎల్లంమట్ల రామచంద్రమూర్తి జనగామ నుంచి స్టేషన్‌ఘన్‌పూర్ వైపు ద్విచక్రవాహనంపై వెళ్తున్నాడు. ఇదే క్రమంలో నర్సంపేట డిపోకు చెందిన సూపర్ లగ్జరీ బస్సు హైదారాబాద్ నుంచి నర్సంపేటకు వెళ్తుండగా బైక్ బస్సు సైడ్‌కు తగలడంతో కిందపడిపోయాడు. ఈ ప్రమాదంలో రామచంద్రమూర్తికి తీవ్ర గాయాలు కావడంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించగా, ఎస్సై దూదిమెట్ల నరేశ్ సంఘటనా స్థలానికి చేరుకొని చికిత్స కోసం జనగామ ఏరియా దవాఖాకు తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

పీఆర్టీయూ మండల కమిటీ ఎన్నిక

మధుసూదన్

ఉపేందర్

నర్మెట, ఆగస్టు 29: పీఆర్టీయూటీఎస్ మండల నూతన కార్యవర్గాన్ని గురువారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కే మధుసూదన్, ప్రధాన కార్యదర్శిగా పీ ఉపేందర్, అసోసియేట్ అధ్యక్షుడిగా కే అంజనేయచారి, మహిళా ఉపాధ్యక్షులుగా ఎం కల్పన, కార్యదర్శిగా జీ సంతోష్‌ను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కొల్ల మహిపాల్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి నూకల ఎల్లారెడ్డి పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణ పనులు ప్రారంభం

ఆలయ నిర్మాణ పనులు ప్రారంభిస్తున్న ఆలయ ధర్మకర్త రంగాచార్యులు

స్టేషన్ ఘన్‌పూర్, ఆగస్టు 29: మండల కేంద్రంలోని తిరుమలనాథస్వామి ఆలయం వద్ద దాతల సహకారంతో ఆంజనేయస్వామి ఆలయ నిర్మాణ పనులను గురువారం ఆలయ ధర్మకర్త కలకోట రంగాచార్యులు ప్రారంభించారు. కార్యక్రమంలో పూజారి కాలకోట రామానుజచార్యులు, కొలిపాక సతీశ్, గోనేల ఉపేందర్, అంబటి జైహింద్‌రాజు, కుంబం నరేందర్, సాంబరాజు, పిట్టల వెంకన్న, చింత లక్ష్మయ్య, రవి, చంద్రయ్య, కుంబం మధు దంపతులు పాల్గొన్నారు.

చిల్పూరులో మహిళా సమాఖ్య సమావేశం

చిల్పూరు, ఆగస్టు 29: మండల కేంద్రంలోని ఎంఆర్‌సీ భవనంలో గురువారం భారతీ మండల మహిళా సమాఖ్య 8వ వార్షిక మహాసభ నిర్వహించారు. 2023-24 ఆర్థిక సంవత్సరానికి రూ.4.70 లక్షలు మిగులు ఉందన్నారు. ఏపీఎం రమేశ్ మాట్లాడుతూ.. మహిళా శక్తి పథకంలో భాగంగా 386 పాడిగేదెల కోసం, 100 పెరటి కోళ్ల పెంపకం కోసం లబ్ధిదారులను గుర్తించామన్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి రూ.7.40లక్షలు మిగులు వచ్చేందుకు భవిష్యత్ ప్రణాళిక సిద్ధం చేసినట్లు పేర్కొన్నారు. అనంతరం సభ్యులకు సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు స్వప్న, మానస, రాధిక, శారదా, రమ, సీసీలు, ఎంఎస్ఏవోలు, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సంఘ సభ్యులకు సర్టిఫికెట్లు అందజేస్తున్న ఏపీఎం రమేశ్

వక్ఫ్‌బోర్డు చట్టసవరణ ఆపాలి

గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మకు జనగామ జమా మసీదు కమిటీ వినతి

కలెక్టరేట్‌లో గవర్నర్‌కు వినతిపత్రం అందజేస్తున్న మసీదు కమిటీ అధ్యక్షుడు రెహమాన్ జాకీర్

జనగామ, ఆగస్టు 29 (నమస్తే తెలంగాణ): ముస్లిం సమాజానికి నష్టం కలిగించేలా ఉన్న కొత్త వక్ఫ్ బోర్డ్ సవరణ చట్టం-2024ను నిలిపివేసేలా రాష్ట్రపతికి తమ వినతి పంపించాలని జనగామ జమా మసీదు అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మసిహుర్ రెహమాన్ జాకీర్ కోరారు. గురువారం జనగామ పర్యటనకు వచ్చిన గవర్నర్ జిష్ణుదేవ్ వర్మకు వినతిపత్రం అందజేశారు. వక్ఫ్ చట్టాలను సవరించే ప్రయత్నాలను వెంటనే ఆపాలని, వక్ఫ్ చట్టం సవరణల బిల్లును జనగామ జిల్లా ముస్లింలు తిరస్కరిస్తున్నారని తెలిపారు. ముస్లింల వ్యక్తిగత చట్టాల ప్రకారం ఒకప్పుడు వక్ఫ్ ఆస్తులు ఎప్పటికీ ఆస్తిగానే ఉంటాయని, అయితే వక్ఫ్ బోర్డులను రద్దు చేసి చట్టాలను సవరించి భూములను తమ ఆధీనంలోకి తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోందని పేర్కొన్నారు. భారత రాజ్యాంగం ప్రకారం మన వక్ఫ్ ఆస్తులను రక్షించడానికి, ఉపయోగించుకునే హక్కు ముస్లింలకు ఉన్నదని, విద్య ఇతర అవసరాలకు ఉపయోగించుకోవచ్చని పేర్కొన్నారు.

NAMASTHE TELANGANA CLASSIFIEDS
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777618
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

600 మందికి పాడి పరిశ్రమ రుణాలు

దేవరుప్పుల, ఆగస్టు 29: మహిళా శక్తి పథకంలో మండలంలోని రైతు కుటుంబాల నుంచి 600 మంది మహిళలకు పాడి,పరిశ్రమ కింది గేదెలకు రుణ సదుపాయం కల్పిస్తున్నట్లు ఐకేపీ ఏపీఎం వెంకట్‌రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని రైతు వేదికలో కోలుకొండ క్లస్టర్ పరధిలోని మహిళలకు పాడి, పరిశ్రమపై శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీఎం వెంకట్‌రెడ్డి, మండల పశువైద్యాధికారి భగవాన్‌రెడ్డి మాట్లాడారు. మేలు జాతి, ముర్రా జాతి పాడి గేదెలనే కొనాలని, అవి పాలు ఎక్కువగా ఇస్తాయన్నారు. ప్రతి గేదెకు ఇన్సూరెన్స్ చేయించుకోవాలని, బలవర్ధకమైన ఆహారం పెట్టాలన్నారు. పశువులు యదకు రాగానే గర్భధారణ చేయించాలని సూచించారు. మండలంలో 600 మంది మహిళలకు బ్యాంకు లింకేజీతో, స్త్రీనిధితో ఒక గేదెకు రూ.లక్ష రుణ సదుపాయం కల్పించామన్నారు. కార్యక్రమంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు నల్ల ఉమ, సీసీలు సోమ నారాయణ, ఉమ, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న ఏపీఎం వెంకట్‌రెడ్డి

విషజ్వరంతో వ్యక్తి మృతి

ఆంజనేయులు(ఫైల్)

స్టేషన్ ఘన్‌పూర్, ఆగస్టు 29: మండల కేంద్రంలోని మోడల్ కాలనీకి చెందిన కొరిమి ఆంజనేయులు (48) విషజ్వరంతో చికిత్స పొందుతూ మృతి చెందాడు. తాటికొండ గ్రామానికి చెందిన ఆంజనేయులు జీవనోపాధి కోసం పదేళ్ల క్రితం మోడల్ కాలనీకి కుటుంబంతో వచ్చి డీసీఎం నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. మూడు రోజుల నుంచి జ్వరంతో బాధపడుతూ జనగామలోని ఏరియా దవాఖానలో చికిత్స పొందుతున్నాడు. ఈ క్రమంలో గురువారం ప్లేట్‌లెట్స్ పడిపోవడంతో నిమ్స్ దవాఖానకు తరలించాలని వైద్యులు తెలుపగా ఇంతలోనే ఆంజనేయులు మృతి చెందినట్లు అతడి బంధువులు తెలిపారు. మృతుడికి భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు. మోడల్ కాలనీ అధ్యక్షుడు అక్కనపల్లి అంజయ్య, మైత్రి వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు డాబర్ రమేశ్, గౌరవ అధ్యక్షుడు ఇల్లందుల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి గోపగాని వెంకటేశ్, శేషుబాబు, యాకూబ్ పాషా, కౌషిక్, కే సంపత్, కే కుమారస్వామి, ఏ సాయి, లక్ష్మణ్, జీ నర్సయ్య, సుందర్‌సింగ్, హీరాసింగ్, రాజేశ్వర్, రాజన్న, బీ రాజు, యాకరాజు, సర్వర్, కే అశోక్, సీ విజయకుమార్ మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

కొడకండ్ల, ఆగస్టు 29: మండలంలోని రామవరం గ్రామానికి చెందిన ఆ